# అతిధి లక్షణము

దేవతాపూజయు, అతిధి పూజయు చేయకుండా గృహస్థు భుజింప కూడదు అని అనేక ధర్మశాస్త్రములు తెలుపుచున్నవి. అజ్ఞానము వలన గాని, ఆలస్యమవుతుందేమోనని గాని దేవుడిని పూజింప కుండ భుజించిన యెడల నరకము అనుభవించునని కూర్మ పురాణము తెలుపుతున్నది. అతిధికి భోజనము పెట్టక వెళ్ళగొట్టినట్లయితే వానియొక్క దుష్కృతము యజమానికి వచ్చుననియు, యజమాని పుణ్యము అతిధికి వేల్లు ననియు మార్కండేయుడు చెప్పెను. అతిథిని గౌరవించక, అతడిని నిరాశకులోనై వెళ్ళినచో యజమాని కులనాశనము అగును. యోగ్యుడైన అతిధి ఇంటికి వచ్చినపుడు వానిని పూజించిన వానికి నోరు గోదానములు చేసిన ఫలములు కలుగునని మనువు చెప్పెను. ఒక అతిథిని పూజించి గౌరవించుట వలన స్వాద్యాయము, పంచ మహాయజ్ఞములు, నిత్య అగ్నిహోత్రములు, తపస్సు చేసినతటి ఫలము కలుగునని విష్ణు వు చెప్పెను. ఇట్లు యజమాని హుతశేశము భుజించిన సమస్త పాపములు తొలగును. హుతశేశము అనగా వైశ్వదేవము జేసిన పిమ్మట మరియు దేవతలను ఋషులను పితృదేవతలను, మనుష్యులను ఇతర గృహస్థు లను పూజించిన పిమ్మట భుజింప వలెయును. అట్లు కాక తన సొంత ఉపయోగమునకు అనుకుంటూ భుజించినవాడు పాపమును భుజించినట్లే. ఈ విధముగా బ్రాహ్మణుడు భుజిమ్పవలేనని వున్నది కాబట్టి బ్రాహ్మణుడు ఏవిధముగా ఉండవలెననినా సత్యము, దానము, తపస్సు, శుచిత్వము, క్రూర స్వభావము లేకుండుట దయ ఇంద్రియ జయము, ధర్మాసక్తి స్వాద్యాయ పఠనము, కామక్రోదాదులు లేకుండుట, సమస్తము తనతో సమానముగా భావించుట, ధర్మమూ తెలుసుకొని తను ఆచరించుట, శమము, దమము, క్షమ, విజ్ఞానము పరమాత్మ జ్ఞానము మొదలగు సుగుణములు అన్నిగాని, దానిలో కొన్నిగాని ఉండుట బ్రాహ్మణునికి ముఖ్యము, మరియు ఈ గుణములు ఆహితాగ్నికి, అనాహితగ్నికి గాని ఉండవలెను.